తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
03 ఏప్రిల్ 2026
పేజీలు : 8





## కాషాయమయమైన కొండగట్టు

వార్త 4వ పేజీలో

## కాలువలపై అక్రమ కట్టడాలను తక్షణం తొలగించాలి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:** కాలువలపై వెలసిన అక్రమ కట్టడాలను వెంటనే తొలగించాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగనీగా గురువారం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి 39 వ డివిజన్ శివాజీ నగర్ , కూరగాయల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొందల గడ్డ గా మారిన రామగుండంను నవ నిర్మాణనీ చేస్తున్న క్రమంలో కాలువలు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛమైన నగరంగా రూపొందించడానికై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని పాలక వర్గం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని అన్నారు. వర్షా కాలంలోపు నగరంలోని అన్ని డ్రెయిన్ లలో పూడిక తొలగించాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ గా కొనసాగాలని అన్నారు. రామగుండం నగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలో ప్రజలు వలస వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. నగరం లోని మారుమూల నుండి సిటీ సెంటర్ వరకు 25 నిమిషాల్లో చేరుకునేలా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.సకల వసతులతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత పదేళ్లుగా కాలువల్లో పూడిక తొలగించకుండా పేరుకుపోయిన నేపథ్యంలో వర్షా కాలంలో వరదలు, అంటువ్యాధులు ప్రబలడం, దుర్వాసనతో కాలువల చుట్టు ప్రక్కల నివసిస్తున్న వారు ఇబ్బందులు పడుతుండడంతో ప్రథమ ప్రాధాన్యతగా కాలువలలో పూడిక తొలగింపు పనులు చేపడుతున్నట్లు తెలిపారు.నగరంలో అన్ని కాలువల్లో సంపూర్తిగా పూడిక తొలగించేవరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. మార్కెట్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ముందే చెప్పినట్టుగా రెండు చెత్త డబ్బాలు ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ ప్రక్కన ఉన్న కాలువ లో పూడిక తొలగించడనీ తో పాటు ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తిప్పారపు మానస, నాయకులు తిప్పారపు శ్రీనివాస్ తో పాటు పలువురు కార్పొరేటర్లు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ ఇ గురువీర ఇ ఇ రామన్ , టి పి ఎస్ నవీన్, డి ఇ లు ,ఎ ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## "వార్"ఎఫెక్ట్..!

## మద్యం ప్రియులకు షాక్..!

### మరింత పెరగనున్న వైన్, లిక్కర్, బీర్ రేట్లు



**మంథని, (జనంసాక్షి) :** ముందున్న కాలమంతా పీక్ సమ్మర్..! మద్యం ప్రియులకు ఇరాన్ వార్‌తో షాక్ తగలనుంది. ఇప్పటికే భారీగా పెరిగిన లిక్కర్, బీర్ రేట్లు మరింత పెరిగేలా ఉన్నాయి. పశ్చిమ ఆసియా (ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ ) యుద్ధం కారణంగా అటు ప్లాస్టిక్ బాటిళ్లు, మూతలు, ప్యాకేజింగ్ మెటీరియల్ ధరలే కాకుండా బీర్ బాటిళ్ల ధరలూ పెరుగుతున్నాయి. తయారీ ఖర్చు భారంగా మారిందంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బేవరేజెస్ కంపెనీల సమాఖ్య లేఖలు రాసింది. కనీసంగా 15 శాతం మేర మద్యం రేట్లను పెంచుకునే వెసులుబాటు కల్పిస్తే తప్ప గట్టెక్కలేమని తేల్చి చెప్పినట్లు సమాచారం.. ఇదే జరిగితే.. బ్రాందీ, విస్కీపై కనిష్ట స్థాయిలో 20 రూపాయలు, బీర్ పైన 10 రూపాయలు పెరిగే అవకాశాలున్నాయి. మద్యం అమ్మకాల్లో దేశంలోనే తెలంగాణ టాప్. రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని సమకూర్చే వనరుల్లో ఎక్సైజ్? శాఖ ముందు వరుసలో ఉన్నది. రాష్ట్రంలో బీరుకు ఎప్పుడూ ఫుల్ డిమాండ్. ఎండాకాలంలో రెండు మూడింతలు ఎక్కువగానే బీర్ సేల్స్ ఉంటాయి. ప్రస్తుతం సమ్మర్ సీజన్‌లో మద్యం దుకాణాల్లో బీర్లకే భారీ గిరాకీ ఉంది. ఎండలు ఇంకా ముదిరితే సేల్స్ మరింత పెరుగుతాయి. అందుకే డిమాండ్‌కు తగినట్లుగా వైన్ షాప్స్ స్టాక్ పెంచుకుంటూ ఉంటాయి. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో బీరుపై రూ. 20 పెంచింది. బ్రాందీ, విస్కీ పైనా అదే స్థాయిలో పెంచింది. ఇప్పుడు యుద్ధం ఎఫెక్ట్‌తో మరోసారి వాటి రేట్లు పెరిగే అవకాశాలున్నాయి. యుద్ధం, దాని ప్రభావం తెలిసి కొందరు మద్యం ప్రియులు ఇప్పుడే ముందుచూపుతో అదనంగా మందు కేసులను కొని నిల్వ చేసుకుంటున్నారు. కొన్ని వైన్ షాపులు సైతం దూరదృష్టితో 'నో స్టాక్' పేరుతో బ్లాక్ చేసి పెట్టుకుంటున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి..!.

## ముస్తఫా నగర్ లో గ్రామ సభ

### హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ తాసిల్దార్ మారుతి రెడ్డి



**గంభీరావుపేట ఏప్రిల్ 02 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సర్పంచ్ బండ సుకన్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు, ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయా తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి పాల్గొన్నారు, విజయ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి అన్ని వర్గాలకు అందేలా చూడాలని మహిళలకు పెద్దపీట వేస్తూ ఉచిత బియ్యం ఉచిత విద్యుత్ ఉచిత బస్సు సౌకర్యం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు, సుకన్య మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తేవాలని కోరారు, టిఆర్ఎస్ నాయకులు, సెస్ ను ఎన్పీడీసీఎల్ లో విలీనం చేయవద్దని గ్రామ సభ ద్వారా తీర్మానం చేయాలని పాలకవర్గాన్ని కోరారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు, అధికారులు, ఆశాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సోషల్‌మీడియాపై కేంద్రం కఠిన చర్యలు

### ప్రభుత్వ వ్యతిరేక పోస్టులకు నేరుగా నోటీసులు



**ముస్తాబాద్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)** దేశ భద్రత పేరుతో సోషల్‌మీడియా వేదికలపై నియంత్రణను మరింత కఠినతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేదా అభ్యంతరకరంగా భావించే పోస్టులు పెట్టిన యూజర్లకు ఇకపై నేరుగా నోటీసులు జారీ చేసేలా కొత్త ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐటీ రూల్స్? 2021లో సవరణలు చేయాలని కేంద్రం ముందుకు వచ్చింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం సోషల్‌మీడియా వినియోగంపై మరింత పర్యవేక్షణ పెట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్‌మీడియా వేదికలపై ఎవరైనా పోస్టులు పెట్టినా లేదా ఇతరులు పంపిన పోస్టులను షేర్ చేసినా, వాటి కంటెంట్‌పై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ముఖ్యంగా దేశ భద్రత, సామాజిక శాంతి భంగం కలిగించేలా ఉన్న కంటెంట్‌ను కఠినంగా నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ మార్పులు ప్రతిపాదించబడ్డాయి.ఇకపై సోషల్‌మీడియా యూజర్లు, కంటెంట్ క్రియేటర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా న్యూస్ పబ్లిషర్లుగా పరిగణించబడే అవకాశం ఉంది. అంటే, వారు ప్రచురించే సమాచారానికి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది. అభ్యంతరకరమైన పోస్టులు లేదా తప్పుడు సమాచారం (ఫేక్ న్యూస్) పంచితే, నేరుగా ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ మినిస్ట్రీ నుంచి నోటీసులు వచ్చే అవకాశం ఉంది.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఐటీ నిబంధనలు,2021లో సవరణలు ప్రతిపాదిస్తూ సోమవారం ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. ఈ ప్రతిపాదనలపై ప్రజలు, నిపుణులు, సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరుతూ ఏప్రిల్ 14 వరకు గడువు ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే సోషల్‌మీడియా వినియోగంలో మరింత జాగ్రత్త అవసరం అవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తపరిచే సమయంలో చట్టపరమైన బాధ్యతలను గుర్తుంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



సైదాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి) బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి మండలంలోని సర్వాయి పేట మహమ్మదాపూర్ గ్రామాల మధ్య ఉన్న కొమ్ము గుట్ట వద్ద తెలంగాణ గౌడ కమ్యూనిటీ వెల్ఫేర్ రాష్ట అధ్యక్షుడు మార్క అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పోలు స్వరూప ప్రవీణ్,గౌడ సీనియర్ నాయకులు పెద్ది వెంకట నారాయణ,పొన్నం అనూప్,హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ కొమురయ్య,గౌడ సంఘాల నాయకులు,ప్రతినిధులు, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు జరిపి నినాదాలు చేస్తూ నివాళులు అర్పించారు.పలువురు నాయకులు,గ్రామస్థులు,గౌడ సంఘాల నాయకులు,జే ఏ సి నాయకులు,మహిళలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు.ఇక్కడ ఉపసర్పంచ్ బాల్ రెడ్డి,జంపన్న,మాచెర్ల రమేశ్ గౌడ్,ఇల్లందుల లక్ష్మణ్,గట్టు రాములు,జే ఏ సి నాయకులు,హుస్నాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, ఎలుకతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి,గౌడ సంఘాల నాయకులు,పలు మండలాల గౌడ సంఘాల నాయకులు ,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో చింతకుంట గ్రామ పంచాయతీ



**కథలాపూర్, ఏప్రిల్ 2(జనం సాక్షి )**కథలాపూర్ మండలంలోని చింత కుంట గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రజా నివేధిక కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెదలు సత్యనారాయణ పాల్గొని ఇట్టి సందర్భంలో మాట్లాడుతూ గతంలో బేసి మెంట్ పిల్లర్లు వేసి ఆర్థిక పరిస్థితులు బాగా లేక వదిలేసిన స్లాబ్ లెవల్ గోడలు కట్టుకొని ఆర్థిక పరిస్థితులు బాగలేక వదిలేసిన వారు కూడా ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు కాబట్టి వారిని కూడా ఎమ్మెల్యే లేదా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ ప్రజలకు సూచన చేశారు మరియు ఎలక్ట్రిసిటీ లో ప్రజా పాలనలో భాగంగా కొత్త స్కీమ్ ద్వారా ఏవైతే ఇండ్లు గ్రామపంచాయతీ అనుమతించబడ్డ ఏ ఇల్లుకైనా కిలోమీటర్ దూరం మేర ఉన్న 2500 మీసేవలో కట్టితే ప్రభుత్వమే ఫోళ్ళు వైరు వేసి మీటర్ను ఇస్తారని తెలిపారు కుటుంబ బీమా పథకంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబ నికి ఆ కుటుంబపెద్ద ఏదైనా కారణం చే జరిగిపోయినట్లయితే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తాదని తెలిపారు ఈ కాయాక్రమము లో బేర మల్లేష దేవ్యాదవ్ నర్సిరెడ్డి విలాస్ వంశీ గాజ ప్రభాకర్ జక్కుల రాజము కుంట రెడ్డి శంకర్ కాశవత్రి లక్ష్మిరాజము కృష్ణ మహేష్ శశిధర్ రాజమల్లయ్య అబ్బి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్వీపింగ్ కార్మికులను తొలగించడం అన్యాయం



**మంథని, ( జనంసాక్షి ) :** ఆర్టీసీ యాజమాన్యం తొలగించిన స్విపింగ్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి పిఏ ఆకుల చంద్రశేఖర్ కు స్వీపింగ్ కార్మికులతో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.. మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడకు చెందిన నిరుపేద దళిత మహిళలు గత 20 సంవత్సరాలుగా ఆర్టీసీ డిపో, బస్టాండ్ ప్రాంగణంలో స్లీపింగ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగాల కుదింపు పేరుతో ఆర్టీసీ యాజమాన్యం కార్మికులను తొలగించడం చాలా అన్యాయమని అన్నారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పనిచేస్తున్న కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు. దీంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయని దిక్కు దోచని స్థితిలో నిరుపేద దళిత కార్మిక కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగారు వెంటనే స్పందించి నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన మహిళ కార్మికులను విధుల్లోకి తీసుకొని యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏల్పుల సురేష్ కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య డివైఎఫ్ఐ నాయకులు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాబు రవి స్వీపింగ్ కార్మికులు రాజమణి రాజేశ్వరి వెంకటమ్మ శంకరమ్మ రాజేశ్వరి మమత స్వరూప పాల్గొన్నారు.

# కంఫర్ట్ పాఠశాలలో పట్టా పట్టభద్రుల ఉత్సవం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో యూకేజీ, ఏడవ తరగతి చిన్నారుల పట్టాభద్రుల వేడుక అత్యంత వైభవంగా జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య, ప్రాథమికోన్నత విద్యను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కంఫర్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, సౌమ్య మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో విద్య ఎంతో కీలకమైనదని పాఠశాలలోనే వీరి భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని, పిల్లలు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాలను మొట్టమొదటి సారి స్థాపించి ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తుందని ఆకాంక్షించారు. ఈ వేడుకలో చిన్నారులు తమ ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేశారు .చిన్నారుల అమాయకమైన ఉపన్యాసాలు నృత్యాలు పాటలను తల్లిదండ్రులు చూసి ఎంతో మురిసిపోయారు. అదేవిధంగా అబాకస్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థు లకు మెడల్స్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్ ,రవీందర్ ,పర్వీన్ ,వహీదా, మౌనిక ,సంధ్య, జ్యోత్స్న, లక్ష్మి విజయలక్ష్మి, శిరీష ,రవళి, స్పందన, షహనాజ్ బేగం ,చంద్రలేఖ, శరణ్య, మౌనిక ,పిల్లలు పాల్గొన్నారు.

# గాదె బాల్ రెడ్డి మృతి సీపీఐకి,వారి కుటుంబానికి తీరని లోటు

### ఎర్రజెండా కప్పి నివాళ్లర్పించిన సీపీఐ నేతలు

### చాడ వెంకటరెడ్డి,పంజాల శ్రీనివాస్



**చిగురుమామిడి ఏప్రిల్ 02 (జనంసాక్షి):**నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ,మండలంలో పార్టీ బలోపేతం కోసం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన గాదె బాల్ రెడ్డి, మృతి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి, వారి కుటుంబానికి తీరని లోటని సిపిఐ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.తుది శ్వాస విడిచిన బాల్ రెడ్డి మృతదేహంపై చాడ వెంకటరెడ్డితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ జడ్పీటీసీ అందె స్వామి రెడ్ క్లాత్,సిపిఐ జెండా కప్పి,పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇందుర్తి ప్రాంతంలో సిపిఐ బలోపేతం కోసం నాడు గునుకుల జనార్దన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్యాలు,గునుకుల రాంరెడ్డి లతో కలిసి పనిచేశారని,1980 ప్రాంతంలో సిపిఐ నాయకులపై అనేక దాడులు,హత్యలు జరిగాయని అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో పార్టీని నమ్ముకొని కార్యకర్తలకు అండగా నిలిచినారని, అప్పటినుండి పార్టీ బలోపేతం కోసం పార్టీ నాయకులను ప్రజాప్రతినిధులుగా గెలిపించడం కోసం నిరంతరం కష్టపడుతూ పనిచేశాడని,ఇందుర్తి పాల డైరీ మొట్టమొదటి చైర్మన్ గా పనిచేశారని,కొంత కాలం విఆర్ఓ గా పనిచేశారని అటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇటు గ్రామాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాడని వెంకటరెడ్డి పేర్కొన్నారు.బాల్ రెడ్డి కి నివాళ్ళర్పించి,అంత్యక్రియల్లో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గూడెం లక్ష్మీ,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు సదాశివ,సీపీఐ శాఖ కార్యదర్శి ఎం.డి.ఉస్మాన్ పాషా,వార్డు సభ్యులు అందె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక

**సైదాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)** ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున సైదాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు.. ఈ సమావేశంలో ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) ఆలాపన , సర్పంచ్ స్వాగతం ఉపన్యాసం, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం చదివి వినిపించడం, వివిధ శాఖల ద్వారా పథకాల మరియు సాధించిన విజయాలపై ప్రజలకు సమాచారం అందించడం , లబ్ధిదారుల అభిప్రాయాలను తెలియ జేయడ ం, గ్రామ సమస్యలు మరియు పరిష్కారాలపై చర్చ , తీర్మానాలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, సన్నరకం వారికి బోనస్, చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి - స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ మరియు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరల పంపిణీ, కొత్త రేషన్ కార్డులు మొదలగువాటి గురించి ఇట్టి సమావేశంలో చర్చించ నైనది. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ తాసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ ఎంపీడీవో యాదగిరి వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు



## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 02 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంతో పాటు కాస్లాబాద్ గ్రామంలో గురువారం వరి కొనుగోలు కేంద్రాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రారంబి ంచారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ తహసిల్దార్ రవికాంత్, వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, సర్పంచ్ లు విజయలక్ష్మి, చైతన్ యాదవ్, సొసైటీ సెక్రటరీ సందీప్, తదితరులు ఉన్నారు.

## పోతరవేని క్రాంతి ని సన్మానించిన మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి

**మంథని, ( జనంసాక్షి ) :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ బోయిన్ పేట్ 6వార్డ్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద భరీలో నిలిచి భారీ మెజారిటీ తో గెలుపొందిన పోతరవేని శ్రీలతక్రాంతి ముదిరాజ్ ని గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి శాలువా తో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

జనంసాక్షి



# కాషాయమయమైన కొండగట్టు

- కొండగట్టులో ఘనంగా చిన్న హనుమాన్ జయంతి వేడుకలు
- మొక్కులు చెల్లించుకున్న దీక్షా స్వాములు భక్తులు
- జైరామ జై హనుమ నామస్మరణతో మారుమోగిన అంజన్న క్షేత్రం

**మల్యాల ఏప్రిల్ 2 (జనం సాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం చిన్న జయంతి (చైత్ర పౌర్ణమి) రోజున వేడుకలు ఘనంగా జరిగాయి,ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు చేసి ప్రత్యేక అలంకరణలు చేశారు.ఆలయ పరిసరాలు దీక్షా స్వాములు భక్తులతో కాషాయమయంగా మారింది జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణలతో మారుమోగింది కోరిన కోరికలు తీర్చే అంజన్నకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామికి ముడుపు కట్టి భక్తితో మండల 41 రోజులు,అర్థ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు కాలినడకన వాహనాలలో కొండగట్టుకు చేరుకున్న దీక్ష స్వాములు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణమయ్యారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి బుధవారం సాయంత్రమే కొండపైకి చేరుకొని బస చేసి గురువారం తెల్లవారుజామున మాల విరమణ చేసి కేశఖండనం చేసుకొని కోనేటిలో పవిత్ర స్థానాలచరించి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్,తాగునీరు,పారిశుద్ధ్య సౌకర్యాల కోసం చోట్ల ఏర్పాట్లు చేశారు.లడ్డూ పులిహోర ప్రసాదాలను భక్తుల కోసం సిద్ధం చేశారు.

**ఉత్సవాల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుధవారం రాత్రి 11 గంటలకు నుండి సుమారు 4 గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి సందర్శించి భక్తులకు కల్పించిన సౌకర్యాలను ఉత్సవాలు జరుగుతున్న తీరును,దీక్షపరుల మాల విరమణ తీరును,కోనేరు పరిసరాలను,ఆలయ పరిసరాలను క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను ప్రత్యక్షంగా మరియు ఆలయ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో వీక్షించారు.ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులను ఆదేశించారు.ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు పెద్ద మొత్తంలో హాజరవుతున్నారని అందుకు అనుగుణంగా కట్టుదిట్టమైన చర్యలు



తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్న దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,సిబ్బంది తమ కేటాయించిన స్థానాల్లో తమ విధులు నిర్వహించాలని,పార్కింగ్ సదుపాయాలు సరిపడా ఉండేలా చూడాలని,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సూచించారు. మాల విరమణ క్యూ లైన్లు,కేశఖండన లైన్లు,భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్,ఆలయ ఈవో అంజనా రెడ్డి,ఆర్డీవో మధుసూదన్,డిపిఓ మదన్మోహన్ ,డిపిఆర్ ఓ నరేష్, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.











## ముత్యంపేట గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే




**మల్యాల ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే సత్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ మరియు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూప్రజలతో నేరు గా మాట్లాడటం ద్వారా వారి అవసరాలు అభిప్రాయాలు తెలుసుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసే అందుకే కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు,200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు వార్డ్ మెంబర్లు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా చిన్నారులకు బహుమతులు అందజేసిన సత్తు మల్లేష్

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ అధ్యక్షతన, లయన్స్ క్లబ్ వారి సహకారంతో చిన్నారులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రంథాలయానికి వచ్చిన చిన్నారులతో పుస్తక పఠనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించి, పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ వారి సహకారంతో జిల్లా గ్రంథాలయానికి నాలుగు సిమెంట్ బెంచీలు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ... చిన్నారుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని, గ్రంథాలయాలు వారి జ్ఞాన వికాసానికి ముఖ్య కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. పిల్లలు చిన్ననాటి నుంచే మంచి పుస్తకాలు చదివి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముక్కె శరత్ క్రిష్ణ , లయన్స్ క్లబ్ కార్యదర్శి మ్యాజిక్ శివకాంత్, లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ సింగ గమరాజు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ అండగా ప్రజా ప్రభుత్వం

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా బోయినపల్లి మండలం లోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు

**బోయిన్ పల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి)** ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా గురువారం గ్రామ సభలు, నిర్వహించారు. ఇందులో భాగంగా దుంద్రపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు ముందుగా తెలంగాణ గీతం ఆలపించి, సమావేశంలో ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. అనంతరం సర్పంచ్ జంగం అంజయ్య ఆరు గ్యారంటీల అమలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న వారి వివరాలు చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్లు, ఇతర ప్రభుత్వ పథకాలతో లబ్దిపొందుతున్న వారు తమకు జరుగుతున్న మేలు వివరించారు. వివిధ పథకాల ద్వారా ఆదా అవుతున్న డబ్బులను తమ పిల్లల ఉన్నత చదువులకు, పొదుపు వైపు మళ్ళిస్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ పథకాలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఐస్ క్రీమ్ బండిల తో వచ్చి అమ్మవద్దు అని నో ఎంట్రీ ఫ్లెక్సీలు

**కథలాపూర్, ఏప్రిల్ 2(జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని పోసానిపేట,సిరికొండ, భూషణరావుపేట మరియు పలు గ్రామాలలో ఐస్ క్రీమ్ బండ్లు విక్రయించే బైకులు ఆటోలు నో ఎంట్రీ అంటూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాలలో ఐస్క్రీం విక్రయించే వాహనాలు తిరుగుతే 5000 రూపాయల జురుమాన విధిస్తామని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగింది.గ్రామ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నమని సర్పంచులు ఆకుల సుజాత రాజేందర్, బద్ధం మహేందర్ రెడ్డి,ముదం రవి, ఉప సర్పంచులు గంగపోసయ్య వార్డ్ సభ్యులు మరియు ఆశ వర్కర్లు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గన్నేరువరంలో ఘనంగా శకటోత్సవం: నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం

**గన్నేరువరం, ఏప్రిల్ 02 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రంలోని మూడు రోజుల పాటు జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం, శకటోత్సవం, రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. బుధవారం సాయంత్రం స్వామివారికి నూతన వస్త్ర అలంకరణ అభరణాలు పంచామృతాలు,అభిషేకం చేశారు. నరసింహుని స్థానా చార్యులు అర్చకులు పరంకుశం యాదగిరి చార్యులు. వెంకటనారాయణ ప్రదీప్ చార్యులు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి పల్లెకి సేవలో తీసుకెళ్లి మూల నరసింహస్వామి దేవాలయ క్షేత్రంలో వేద పండితులు మణి శంకర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి కళ్యాణం జరిపించారు. అర్చకులు మాట్లాడుతూ గురువారం సాయంత్రం శకటోత్సవం, శుక్రవారం ఉదయం రథోత్సవం జరుగుతుందని తెలిపారు. మూల నరసింహస్వామి ఆలయం వద్ద శకటోత్సవం జరిగే ప్రదేశాన్ని ఎస్సై జి.నరేందర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఎస్సై బుర్ర ఎల్లయ్య గౌడ్, గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు, ఉప సర్పంచ్ రామంచ స్వామి, వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ, యాదవ సంఘం మండల అధ్యక్షుడు సంధవేణి ప్రశాంత్ యాదవ్,నాయకులు రేపాక బాబు, పుల్లెల నందయ్య, ముత్యం అంజయ్య గౌడ్,


కళ్యాణోత్సవంలో గ్రామ పంచాయతీ కరోబర్ మాధవ్ రావు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ బోయిని అంజయ్య, ప్రజాప్రతినిధులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## మండలంలో గ్యాస్ కొరత లేదు

**ముస్తాబాద్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఎల్పీజీ వంటగ్యాస్ కొరత ఉన్నట్లు కొంతమంది ప్రచారం చేస్తున్నారు. సరోజ ఇండేన్ గ్యాస్ నిర్వాకులు మాట్లాడుతూ మండలంలో గ్యాస్ కొరత లేదు .ప్రభుత్వ నిబంధనల మేరకు గ్యాస్ బుక్ చేసుకున్న ప్రతి ఒక్క వినియోగదారునికి మేము గ్యాస్ ను సరఫరా చేస్తున్నాం. హోటళ్లకు, ఇతరులకు గ్యాస్ ఇస్తున్నామని, అక్రమంగా అమ్ముకుంటున్నామని కొంతమంది మాపై దుష్ప్రచారం చేస్తున్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. జిల్లా అధికారుల , ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాకు తగిన ఆదేశాలను జారీ చేస్తున్నారు. ఆదేశాల మేరకు ముస్తాబాద్ మండలంలో గ్యాస్ వినియోగదారులందరికీ సక్రమంగా, పారదర్శకంగా గ్యాస్ పంపిణీ చేస్తున్నాము. ఎక్కడ కూడా కొరత లేకుండా చూస్తున్నాము. బుకింగ్ ఉండి , డీఏస్ ఈ ఉన్న ప్రతి ఒక్కరికి గ్యాస్ ఇస్తున్నాము. మాపై కొంతమంది ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 12 గంటలు సేవలందిస్తున్నాం. ఎవరి మాట నమ్మొద్దు వినియోగదారులు సహకరించాలని. సరోజ ఇండేన్ గ్యాస్ నిర్వాకులు.కే దామోదర్ రావు, పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## చిక్కాల రామారావు అడుగుపెట్టి సెస్ సంస్థ నాశనం చేసిండు

### అందుకే సెస్ ఎన్పిడిసిఎల్‌లోకి వీలినం అయ్యే అవకాశం ఉంది మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా ప్రజా పాలన ప్రగతి నివేదిక గ్రామ సభలు ప్రశాంతంగా జరిగినప్పటికి అక్కడక్కడ బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌లు సెస్ సంస్థను రద్దు చేయవద్దు కొనసాగించాలని తీర్మాణాలు చేయడం విడ్డురంగా ఉందని గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట సర్పంచ్‌లు ఎలగందుల నర్సింహులు అధ్యక్షతన గ్రామ సభ జరిగిందని ఈ కార్యక్రమానికి డిఏఓ ఆఫ్జల్ బేగం, ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర బేగం, ఉపాధ్యక్షులు గుండారి రాంరెడ్డి, ఎంపిడివో సత్తయ్య, కార్యదర్శి శివకాంత్, ఉపసర్పంచ్ బంధారపు బాల్‌రెడ్డి పాల్గొనగా సెస్‌ను రద్దు చేయద్దు అంటూ తీర్మాణాన్ని సభలో సర్పంచ్ ఎలగందుల నర్సింహులు ప్రవేశపెట్టగా అందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. చేస్తూ సెస్ ఉంటే రైతులకు మంచిందనేది మన అందరికి తెలుసని జిల్లాలోని 13 మండలాలకు 56 ఏండ్లుగా స్వతంత్ర సంస్థగా కొనసాగిన సెస్‌లో జరుగుతున్న అవినీతి ఆరోపణ దృశ్య రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ రిన్యువల్ చేయలేదని ఆయన అన్నారు. దీపావళి రోజు కాల్చుకునే పటాకులు పోయి సెస్‌లోని ఫైళ్ళు కాలిపోతాయా అని ఆయన ప్రశ్నించారు. ఈ సంఘటనలో ఎంత అవినీతి ఉందో మనకు అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుసుధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ గౌస్, వార్డు సభ్యులు, తిమ్మాపూర్ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ అందె సుభాష్ అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి నివేదిక గ్రామసభ జరిగింది.రాచర్ల గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ సెస్‌ను రద్దు చేయవద్దంటూ తీర్మాణాలు చేశారు. డిప్యూటీ ఎమ్మార్వో మురళీకృష్ణ, పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, ఉపసర్పంచ్ పొన్నాల మణెమ్మ ,శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ చెనమనేని మౌనిక అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో గీత, విఆర్ఓ, వార్డు సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య జాతర

## 318 పంచాయతీల్లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన!

❑ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు విజయవంతం ❑ విజయవంతానికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకు ❑ గ్రామ సభల్లో పాల్గొన్న చొప్పదండి, మానకొండూరు ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, పాడి కౌశిక్ రెడ్డి ❑ నగునూరు గ్రామసభ హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ❑ ప్రతి మండలానికి ఒకరు జిల్లా అధికారులు స్పెషలాఫీసర్లగా నియామకం





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, వార్డు సభలు గురువారం విజయవంతంగా జరిగాయి. గ్రామాలు వార్డుల్లో నిర్వహించిన గ్రామ సభలకు సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు, స్వశక్తి మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లాలో గ్రామసభలకు అనూహ్య స్పందన లభించింది. జిల్లాలో నియోజకవర్గానికి ఒక పర్యవేక్షణ అధికారిని నియమించారు. జిల్లా కలెక్టర్ చొప్పదండి నియోజక వర్గానికి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మానకొండూరు నియోజకవర్గానికి, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, కరీంనగర్ నియోజక వర్గానికి ఆర్డీఓ కే మహేశ్వర్, హుజురాబాద్ నియోజక వర్గానికి ఆర్డీఓ రమేష్ బాబును పర్యవేక్షణ అధికారిగా నియమించారు. జిల్లాలో 16 మండలాలకు ఒక్కొక్క మండలానికి జిల్లా అధికారులను కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. అదేవిధంగా జిల్లాలోని 318 గ్రామ పంచాయతీలకు 318 మందిని స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. కరీంనగర్ నగర పాలక సంస్థలో 66 డివిజన్లకు 66 మందిని స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లోనూ వార్డ్ ఆఫీసర్లను నియమించారు. కరీంనగర్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు, మేయర్, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు అందరి సహకారంతో గ్రామసభలు విజయవంతమైనవి.

జిల్లా కలెక్టర్ గురువారం ఉదయం కరీంనగర్ రూరల్ నగునూరు గ్రామంలో జరిగిన గ్రామసభకు హాజరయ్యారు. గ్రామసభల ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. పాలన యంత్రాంగం ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
చొప్పదండి ఎమ్మెల్యే చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం మధురానగర్ లో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి బృహత్తరమైన పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని సిరిసపల్లి, రాజాపెల్లి గ్రామాల్లో జరిగిన గ్రామసభలకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. చొప్పదండి, మానకొండూరు, ఎమ్మెల్యేలతో పాటు అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ గ్రామసభల్లో ప్రజలు లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. వైద్య శిబిరాలతో పాటు పలు స్టాళ్లను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు.

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 66 డివిజన్లో వార్డు సభలు ప్రశాంతంగా జరిగాయి. రెండవ డివిజన్లో మేయర్ కొలగాని శ్రీనివాస్ వార్డు సభలో పాల్గొన్నారు. మిగతా చోట్ల కార్పొరేటర్లు వార్డ్ ఆఫీసర్లు పలువురు అధికారులు పాల్గొన్నారు. చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, కౌన్సిలర్లు, అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామసభల ముఖ్య ఉద్దేశాన్ని అధికారులు ప్రజలకు వివరించారు. ఇందులో భాగంగా పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రభుత్వ పథకాలపై చర్చించారు.

**చేపట్టిన కార్యక్రమాలు..**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 318 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా 318 జీపీల్లో 1320 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా గ్రామ సభల్లో వ్యవసాయ శాఖ అధికారులు ప్రకృతి వ్యవసాయం కింద భూసార పరీక్షల పత్రాలను రైతులకు అందజేశారు. దీంతోపాటు గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల పరిధిలో అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు ఒక్కొక్క జత యూనిఫామ్ ను మహిళ స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇందులో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీకి సంబంధించిన బోర్డులు గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన ఫైళ్ళ పరిష్కారం పరిశుభ్రత కార్యక్రమం భాగంగా సాధించిన విజయాలను గ్రామసభల్లో అధికారులు వివరించారు. సాంస్కృతిక కళాకారులు గ్రామసభల్లో ఆటపాటలతో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక శాఖ నోడల్ శాఖగా వ్యవహరిస్తున్నది. మొత్తానికి కరీంనగర్ జిల్లాలో గ్రామసభలు వార్డు సభ్యులు ప్రశాంతంగా జరిగాయి.

## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

**మంథని, ( జనంసాక్షి ) :**
అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా గురువారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా వార్డు సభ కార్యక్రమమును నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గేయాన్ని అలపించి, తొలుత ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, మహలక్ష్మి, చేయూత, పథకాల గురించి వివరించారు. కొత్త పథకాలు, వార్డు సమస్యలను వార్డు ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, డాక్టర్ శంకరమ్మ, ఎంఎల్ఎస్టి , ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, అంగన్వాడి టీచర్స్, మంథని పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనంసాక్షి గంగాధర మండలం :**
ప్రజా పాలనలో భాగంగా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన.ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను నిర్వహిస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మండలంలోని మధురానగర్ గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందించామని అన్నారు ఇందిరమ్మ ఇండ్లను కట్టించి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు అర్హులైన వారికి మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రానున్న రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేముల భాస్కర్, ఎంపీడీవో ధమ్మని రాము, ఉప సర్పంచ్ తూం రాజు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి శోభయాత్ర బందోబస్తు

### ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

### కమాండ్ కంట్రోల్ హాలులోని సీసీ కెమెరాల ద్వారా వీక్షణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
నిజామాబాద్‌లో జరుగుతున్న హనుమాన్ జయంతి శోభయాత్ర కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ హాల్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా విక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని,ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఎప్పటికప్పుడు ట్రాఫిక్ డైవర్షన్ చూడాలని,సిబ్బందికి ఎలాంటి సమాచారం తెలిసిన సంబంధిత పై అధికారులకు తెలియజేయాలని, ప్రజలు ఈ శోభాయాత్రను చక్కగా సద్వినియోగం చేసుకునే విధంగా సంబంధిత పోలీస్ సిబ్బంది చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టంగా అమలు చేసి ప్రజలు ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి ,ఎస్.ఐ సంతోష్ రెడ్డి,ఐటీ కోర్ ఎస్సై నిషిత్ సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

# కరీంనగర్ పట్టణంలో పలుచోట్ల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి వేడుకలు

❍సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

❍కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్..





కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 02 (జనంసాక్షి) : చరిత్ర పుటల్లో నిలిచిపోయిన బహుజన వీరుడు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ లో గురువారం రోజు సర్దార్ సర్వాయి పాపన్న 316వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని కలెక్టరేట్ లో అధికారికంగా నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం కోసం సర్వాయి పాపన్న చేసిన సేవలను స్మరించుకున్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ధైర్యసాహసాలు నేటి తరానికి ఆదర్శమని మేయర్ కొనియాడారు.

తెలంగాణ గడ్డపై అణిచివేతకు వ్యతిరేకంగా గళమెత్తి, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన అసమాన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. చరిత్ర పుటల్లో నిలిచిపోయిన బహుజన వీరుడు, తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.... సమాజంలో అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని కలలుగని, ఆ కలను సాకారం చేసుకున్న గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యాన్ని సైతం గడగడలాడించిన ఆయన ధీరత్వం మనందరికీ గర్వకారణమని, పాపన్న చూపిన పోరాట స్ఫూర్తితోనే, మనమంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు దులం అంజయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి జాగిరి సాగర్, గౌడ నేతలు ఈశ్వర్ గౌడ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**19వ డివిజన్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి వేడుకలు**

**19వ డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి - కృష్ణ గౌడ్**

బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా 19వ డివిజన్ చౌరస్తాలో సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక 19వ డివిజన్ కార్పోరేటర్ సుధగోని మాధవి - కృష్ణ గౌడ్, 45వ డివిజన్ కార్పోరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ - శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు పావని గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, గౌడ కుల సంఘం నాయకులు, పలు కుల సంఘం అధ్యక్షులు, నాయకులు, డివిజన్ ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మానేరు బ్రిడ్జి వద్ద సర్వాయి పాపన్న 316 వ వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించిన గౌడ సంఘము నాయకులు**

**అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు గోడిశల రమేష్ గౌడ్**

సర్వాయి పాపన్న 316వ వర్ధంతి ని స్థానిక అలుగునూర్ బ్రిడ్జిపై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత గౌడ సంఘము రాష్ట్ర యూత్ అధ్యక్షులు గోడిశల రమేష్ గౌడ్ మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రభుత్వం వెంటనే ఆమోదం చేయాలని డిమాండ్ చేశారు. ట్యాంకు బండు పై విగ్రహాన్ని ఆగస్టు 18 తేదీలోగా ఏర్పాటు చేయాలని బడుగు బలహీన వర్గాలకు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ప్రోత్సహించే విధంగా పాఠ్యపుస్తకాలలో చేర్పించాలన్నారు. అనంతరం కలెక్టర్ ఆడిటోరియమ్ లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ కరీంనగర్ జిల్లా ఆఫీసర్లు, సర్వాయి పాపన్న వ్యవస్థాపక అధ్యక్షులు వీరగోని పెంటయ్య గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్న గౌడ్, రాష్ట్ర యువత అధ్యక్షుడు గోడిశల రమేష్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సుడా డైరెక్టర్ వొళ్ళాల శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బుర్ర పరశురామ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్, బుర్ర విజయ్ గౌడ్, అమర గాని శ్రీనివాస్ గౌడ్, దూలని అంజయ్య గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, మార్వాడి సుదర్శన్, తిరుపతి గౌడ్, ముక్కెర రాజ్ కుమార్ గౌడ్, ఆకుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లయ్య చెరువు సుందరీకరణ పనుల పరిశీలన



బాన్సువాడ ఏప్రిల్ 2 (జనంసాక్షి) బాన్సువాడ పట్టణంలోని ఎల్లయ్య చెరువు కట్టపై రూ. 3.14 కోట్ల వ్యయంతో జరుగుతున్న సుందరీకరణ పనులను ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్-అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా అధ్యక్షుడు, వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖాలేఖ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మాజీ చైర్మన్ జంగం గంగాధర్, మాజీ సొసైటీ చైర్మన్ ఎర్వాల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు యండి దావూద్, గౌస్, మజ్జు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ప్రత్యేక గ్రామసభలు



మంథని, (జనంసాక్షి) :

"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, కమాన్ పూర్ రామగిరి మండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక గ్రామ సభలను ఆయా గ్రామాల సర్పంచ్ ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాల్లో రైతు భరోసా పథకం, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ (రూ.500), ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్), చేయూత పెన్షన్స్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. కొత్త పథకాలైన ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ గ్రామ సభల్లో ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు అధిక సంఖ్యలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్, కరీంనగర్

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 2 ( జనం సాక్షి )

విశ్వహిందూ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో "శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర" సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ధర్మాచార్య పీఠానికి చెందిన శ్రీ సర్వేశ్వరాంబిక శివయోగి శివాచార్య స్వామిజీ గారు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, దేశంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ధార్మిక విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. యువత విదేశీ సంస్కృతుల ప్రభావంలో తమ మూలాలను మరవకుండా, భారతీయ వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.హిందూ సమాజం ఐక్యంగా ఉండి, ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని, సామాజిక విలువలను కాపాడే దిశగా ముందుకు సాగాలని బజరంగ్ దళ్ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఇనుగంటి మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శి ఆదిమూల విద్యాసాగర్, బజరంగ్ దళ్ జోనల్ కన్వీనర్ తోట ప్రదీప్ కుమార్, జిల్లా కన్వీనర్ కరణం శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు పారాణి, సహ కార్యదర్శి తోట రాజేందర్, కో కన్వీనర్ గుజ్జంటి రాజేందర్, నగర కన్వీనర్ మహేష్, గోరక్ష ప్రముఖ వంశీ తదితరులు పాల్గొన్నారు.అలాగే అఖిల్, కాంపల్లి శివ సాయి, గౌతమ్, శివ, అశోక్, శ్రీనివాస్, సంతోష్, రంజిత్, నందకిషోర్ తదితర కార్యకర్తలు హాజరయ్యారు.

## 26వ డివిజన్ సుభాష్ నగర్ - ఆదర్శ్ నగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ముఖ్య అతిథిగా 26వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్**



కరీంనగర్, ఏప్రిల్ 02 (జనంసాక్షి) గురువారం రోజు 26వ డివిజన్ సుభాష్ నగర్, ఆదర్శ్ నగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ఒక ప్రజా సేవా కార్యక్రమం అన్నారు. ముఖ్య అతిథి స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ నేతృత్వంలో ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్, కార్యక్రమం ఇన్చార్జ్, శానిటేషన్ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎస్ ఎస్ జి ఆర్ పి లు, గవర్నమెంట్ స్కూల్ హెచ్ఎం ఆర్ స్కూల్ హెచ్ఎం కరెంటు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నివేదికను స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ చదివి, నితరం డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై జరిగిన అభివృద్ధిని వివరించారు . ఈ సందర్భంగా వాడు సభ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రజల నుండి పెన్షన్ దరఖాస్తులు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ 3 లిస్టులో పొరపాట్లు ఉంటే దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ అంజన్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా పాలన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మహాలక్ష్మి ద్వారా ఫ్రీ బస్సు సౌకర్యం, పేదలకు ఇందిరమ్మ ఇల్లు,,2 యూనిట్ల ఫ్రీ కరెంటు, మహిళా సంఘాలకు సంక్షేమ కార్యక్రమాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభలు

**గ్రామ సభలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్న తహాశీల్దార్ మద్దసాని రమేష్**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యం అన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి**

**ప్రభుత్వ పథకాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నా సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి**




**చిగురుమామిడి ఏప్రిల్02 (జనంసాక్షి):**
మండలంలోని 17గ్రామాల్లో ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక గ్రామసభలు అధికారులు,ఆయా గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు. గురువారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో 'ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' 99రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.గ్రామ సభకు ముఖ్య అతిథిలుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,చిరుమామిడి మండల తాహాసిల్దార్ ముద్దసాని రమేష్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రతి పేదవారికి, అర్హులైన ప్రజలందరికీ అందేలా అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎన్నో ఏళ్ల నుంచి తాము కన్నటువంటి కలల్ని ఇందిరమ్మ ఇంటి ద్వారా సహకారం చేసుకుంటున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డిలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,వార్డు మెంబర్లు వంతడుపుల దిలీప్ కుమార్,పెసరి రాధాకృష్ణ, నాంపల్లి శిరీష, పెసరి ప్రమీల,ఎనగందుల రాజేశ్వరి, గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, ఏఈఓ అంజలి, లైన్మెన్ శ్రీకాంత్ ఏఎన్ఎం, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, అంగన్వాడి టీచర్స్,మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**ప్రజలు కలిసికట్టుగా సెస్ ను కాపాడుకోవాలి**

# లైసెన్స్ రెన్యువల్ చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం ఎన్,పి,డి,సీ,ఎల్ స్పష్టత ఇవ్వాలి..**

**జేపీసీగా ఏర్పడి సెస్ ను కాపాడుకోవాలి..**

**మాజీ ఎం,పీ బోయినపల్లి వినోద్ కుమార్..**

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
సెస్ ఉందా లేదా అన్న స్పష్టతను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తెలుపాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 56 సంవత్సరాలుగా వెలుగులు విరజిమ్మిన విద్యుత్ సహకార సంఘం శ్రమను బూడిదలో పోయవద్దన్నారు నిన్నటి రోజు ఒకటో తేదీన ఎన్పీడీసీఎల్,సిఎండి వరుణ్ రెడ్డి సెస్ మార్పులు జరుగుతున్న సందర్భాన్ని ప్రస్తావిస్తూ ప్రజలచే ఎన్నుకోబడిన సెస్ పాలకవర్గాన్ని ఏమి అనడం లేదని అనడం వెనుక రాష్ట్ర ప్రభుత్వం కుట్ర ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లయితే సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గంలోఉన్న కోఆపరేటివ్ విద్యుత్ సహకార సంఘాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించాలని, లేదా సెస్ నుండి ఎన్పీడీసీఎల్ కు వెళుతుందా... అనేది ప్రజలకు స్పష్టత ఇవ్వాలన్నారు. సెస్ నష్టాల్లో లేదని ప్రభుత్వం 700 కోట్లు బకాయి పడిందని లాభార్జనలో ఉన్నటువంటి సెస్ నష్టాల్లో ఉందన్నది పచ్చ అబద్ధమనిఅన్నారు. విద్యుత్ వినియోగదారులకు లైసెన్స్ ఇస్తారా ఇవ్వరా అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలన్నారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న సెస్ కు కేంద్ర ప్రభుత్వమే తోడ్పాటు అందించిందని గుర్తు చేశారు. అలాంటి సెస్ కు రాష్ట్ర ప్రభుత్వమే బకాయి పడిందని, సెస్ రాజకీయాలకతీతంగా ఉంటుందన్నారు. సెస్ ను జిల్లా ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు,రైతు సంఘాలు, కార్మిక వర్గం కలిసి జేఏసీగా ఏర్పడి విద్యుత్ సహకార సంఘాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు ప్రజల సంక్షేమం కోసం విద్యుత్ సహకార సంఘం ను కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, చల్మెడ ఆనందరావు, మ్యాన రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యలకు పరిష్కారం గ్రామసభ

ఆర్మూర్,ఏప్రిల్ 2(జనంసాక్షి):
గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందు గ్రామసభ ఏర్పాటు చేసుకున్నామని గ్రామ సర్పంచ్ ఏనుగు ప్రణుక అన్నారు.ఆర్మూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ సుజాత హాజరైనారు. వృద్ధాప్య పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లపై ఉన్న 11 కెవి విద్యుత్ లైన్లను తొలగించాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని వారు చెప్పారు.ప్రజలకు మరింత చేరువై ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు గ్రామసభలు చక్కటి అవకాశమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్న గంగారెడ్డి, కార్యదర్శి డి శ్రీధర్, జిపిఓ బాలకిషన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్**

# ఆత్మీయ సన్మానం

మంథని, ( జనంసాక్షి ) :
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ నివాసానికి భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా వచ్చి కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోట రాజా బాబు కు శాలువా కప్పి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీమ్ ఖాన్, కొట్టే శ్రీశైలం, సయ్యద్ ఇక్బాల్, అంబీరు శ్రీనివాస్, పిన్రెడ్డి కిషన్ రెడ్డి, మల్యాల మహేష్, యూసఫ్ లల్లు తదితరులు ఉన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ

**మధ్యలోనే నిలిచిపోయిన గ్రామసభ: నల్ల టీ షట్ లతో గ్రామ సభకు వచ్చిన బిఆర్ఎస్ వార్డు సభ్యులు..**




**గంభీరావుపేట ఏప్రిల్ 02(జనం సాక్షి);**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సర్పంచ్ మల్లుగారి పద్మ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో 'ప్రజా పాలన ప్రగతి నివేదిక' గ్రామసభ నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలపై నివేదిక గ్రామ కార్యదర్శి వినీల్ రెడ్డి అయ్యా శాఖల అధికారులు చదివి వినిపించారు. ఈ గ్రామసభ కు సెస్ ను ఎన్పీడీసీఎల్)లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు నల్ల టీ షర్ట్ లతో గ్రామ సభ పాల్గొని సెస్ ను ఎన్పీడీసీఎల్)లో విలీనం చేయొద్దని గ్రామ సభ ద్వారా తీర్మానం చేయాలని సర్పంచిని పలకవర్గాన్ని కోరారు. గ్రామంలో రోడ్డు వెడల్పు లింగన్నపేట గంభీరావుపేట గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో పాటు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాత బ్రిడ్జిని కూల్చేసి హై లెవెల్ బ్రిడ్జి 17 కోట్లతో మంజూరు చేసి పనులు ప్రారంభించి మూడేళ్ల అవుతున్న బ్రిడ్జి పనులు అగడంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న బ్రిడ్జి 10 కోట్ల 60 లక్షలకు తగ్గించడం బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని టిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య గ్రామ సభలో వివాదం చోటు చేసుకోగా కాంగ్రెస్ నాయకులు మీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని కూల్చివేసి చేశారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. పరస్పర వాదనలు చోటుచేసుకోగా స్పెషల్ ఆఫీసర్ గ్రామ సర్పంచ్ ఎంత చెప్పినా వినకుండా గందరగోళం మధ్య గ్రామసభ మధ్యలోనే సర్పంచ్ వార్డు సభ్యులు వెళ్లిపోయారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అన్ని వర్గాలకు అందేలా కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ ఇందిరా ఇల్లు ఉచిత విద్యుత్ సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత మధ్య వీర హనుమాన్ శోభాయాత్ర..

## రంగంలోకి 1300 మంది పోలీసులు!

### నగరంలో హనుమాన్ శోభాయాత్ర జెండా ఊపి ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

**నిజామాబాద్ బ్యూరో, ఎప్రిల్ 2 (జనంసాక్షి):** నగరంలోని వీర హనుమాన్ శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ర్యాలీని కంఠేశ్వర్ ఆలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.నగరంలో విశ్వ హిందూ పరిషత్ హిందూ సమ్మేళనం, బజరంగ్దళ్ హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ శోభాయాత్రకు భక్తులు తరలివచ్చారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ భక్తులు సమయానికి ర్యాలీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. యాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కాగా.. ర్యాలీలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పలుచోట్ల తాగునీటి సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

**1300మందితో పటిష్టమైన భద్రత..**
హనుమాన్ శోభాయాత్ర ను శాంతియుతంగా జరిగేందుకు 1300 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శోభాయాత్ర దారిపొడవునా అడుగడుగునా పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, బైనాక్యులర్లతో పర్యవేక్షణ చేస్తున్నారు. నిజామాబాద్, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల , భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ , ఆసిఫాబాద్ జిల్లాల నుంచి పోలీస్ సిబ్బంది, టీఎస్ఎస్పీ బెటాలియన్ పోలీసులు, 20



స్పెషల్ పార్టీ పోలీసులతో యాత్రకు బందోబస్తు నిర్వహిస్తున్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు

**గన్నేరువరం, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలో శుక్రవారం ఆరు వార్డులో గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చినర్సు సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామంచ స్వామి, కార్యదర్శి వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని కుమార్, మచ్చ సాయి కృష్ణ, కారోబార్ మాధవరావు, ఇతర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రికి కొత్త ట్రస్ట్ బోర్డు





**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)** కరీంనగర్ రేకుర్తి ప్రాంతంలో సేవలందిస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మడేకర్ చారిటబుల్ కంటి ఆసుపత్రికి నూతన ట్రస్ట్ బోర్డు నియమితులయ్యారు.చైర్మన్‌గా ప్రకాష్ హోల్లా, కార్యదర్శిగా ఇంజినీర్ కోల అన్నారెడ్డి, ట్రెజరర్‌గా బొమ్మ పవన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా చిదుర సురేష్ బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులుగా కొండ వేణు మూర్తి, డా. టి. మురళీధర్ రావు నియమితులయ్యారు. నూతన బోర్డు సభ్యులు పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉచిత కంటి శిబిరాలు పెంచడం, గ్రామీణ ప్రాంతాలకు సేవలు విస్తరించడం, కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల్లో హామీ మేరకు మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్

**- బాధితుడికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక సంపత్ తన మాటను నిలబెట్టుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారు. వార్డుకు చెందిన వేల్పుల రాజేశం కాలు ఇన్ఫెక్షన్ కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురై, వైద్యుల సూచన మేరకు మోకాలి వరకు కాలు తొలగించే శస్త్రచికిత్స చేయించుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న కౌన్సిలర్ కొలిపాక సంపత్ అన్న వెంటనే స్పందించి, రాజేశంకు ప్రభుత్వం నుంచి పెన్షన్ అందే వరకు ప్రతి నెల తన సొంత డబ్బులతో పెన్షన్ రూపంలో ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఈరోజు రూ.2000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పటికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తులు ఇవ్వాలని, వాటిని పరిష్కారం దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కుల పెద్దలు వేల్పుల రాజేశం, భూతగడ్డ తిరుపతి,మౌటం శంకర్, మౌటం ఆశాలు, వేల్పుల కనుకయ్య గంగుల సంతోష్ ,వేల్పుల సంతోష్ ,యాదగిరి నర్సయ్యలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**చొప్పదండి ,ఏప్రిల్ 2(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 14 వార్డులలో నిర్వహించిన వార్డ్ సభల లో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు ,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ,సన్నం రకం వరికి బోనస్ చేయూత పింఛన్లు, కళ్యాణ లక్ష్మి /షాది ముబారక్, ఇందిరమ్మ చీరలు ,ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర పథకాలను అమలు చేస్తూ ప్రజల శ్రేయస్సుకే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు . అర్హులైన ప్రతి ఒక్కరూ చేయూత పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలకు లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పెరుమండ్ల మానస, కౌన్సిలర్లు కొట్టే సునీత ,చిల్ల అర్చన ,కనుమల్ల రాజశేఖర్ ,వడ్లూరి అనూష ,పలుగొత్తుల సురేష్, కొత్త సుమలత, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్రెడ్డి, పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి ,జిట్ట మంగ మున్సిపల్ కమిషనర్ మనోహర్ ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

**గన్నేరువరం, ఏప్రిల్ 02 (జనంసాక్షి):**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో గురువారం జరిగిన గ్రామసభలలో తడి పొడి చెత్త సేకరించాలని, ప్లాస్టిక్ నిషేధం పాటించాలని తీర్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, గన్నేరువరం సర్పంచ్ రంగనవేణి లచ్చినర్సు,చొక్కారావుపల్లె సర్పంచ్ అరకంతం గోపాల్ రెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ చింతాల ఉమారాణి, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు ప్రజాప్రతినిధులు స్పెషల్ ఆఫీసర్లు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే ధ్యేయం..

**ఆర్మూర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**
ఆర్మూర్ మండలంలోని కోమన్ పల్లి గ్రామంలో 99 రోజుల కార్యచరణ ప్రణాళికల్లో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి ఏపీవో ఎంజీఎంఆర్ఇజిఎస్ అధికారి యు.సురేష్ హాజరైనారు.రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో అందించిన సంక్షేమ పథకాలు,లబ్ధి గ్రామ ప్రజలకుసర్పంచ్ బొల్లపల్లి కావ్య ప్రవీణ్ గౌడ్ తెలిపారు. గ్రామస్తులు పలు సమస్యలను తమ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని, గ్రామానికి నిధులను తెచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, వార్డు సభ్యులు,స్కూల్ ఉపాధ్యాయులు గోపాల్,మల్లారెడ్డి మహిళా సంఘాలు,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.



## సఫాయి సిబ్బందికి నిత్యవసర సరుకులు అందించిన ఎస్సై కరెడ్ల శ్రీనివాస్ రెడ్డి

**ముస్తాబాద్ ఏప్రిల్ 02 (జనం సాక్షి)**
చిన్నప్పుడు విద్య బుద్ధులు నేర్పిన పుట్టిన ఊరుకు సేవ చేయాలనే ఒక్క సంకల్పంతో సిద్దిపేటలో పోలీస్ శాఖలో ఎస్సై కరెడ్ల శ్రీనివాస్ రెడ్డి సేవలందిస్తూ మరో పక్క పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని. చికోడు గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది . చాలీచాలని జీతంతో కాలమెల్లగిస్తున్న సపాయి కార్మికులకు ఒక్క నెలకు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు మహిళలకు నూతన వస్త్రాలు అందించారు. ఎస్సై కరెడ్ల శ్రీనివాస్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మని ఆంజనేయులు, కరెట్ల మల్లారెడ్డి నరసింహారెడ్డి రాజిరెడ్డి తిరుమలరెడ్డి, ఉపసర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పాలకవర్గం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం

### రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



**కమ్మర్పల్లి ఏప్రిల్ 02(జనంసాక్షి )** మండలంలోని హస కొత్తూర్ గ్రామంలో 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన గ్రామ సభ గ్రామ గురువారం రోజున గ్రామ సర్పంచ్ నలిమేళ రేవతి గంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం ఉచిత బస్సు,ఉచిత కరెంటు,రైతు బీమా,రైతు భరోసా, విదేశాలలో చనిపోయిన వారికి ఐదు లక్షల ఇన్సూరెన్స్,ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డ్స్ లాంటి మరెన్నో పథకాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నడు మర్చిపోవద్దని రానున్న ఎలక్షన్లలో తప్పకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మండల తహసిల్దార్ కమ్మర్ పల్లి జీ.ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్, ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్, పాలకవర్గ సభ్యులు ,జి పి ఓ శ్రీకాంత్,ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఏఎన్ఎం మమత,ఆశాలు ,అంగన్వాడీ టీచర్స్ ఐకెపి సిబ్బంది అలేఖ్య, లైన్మెన్ అశోక్, అన్ని శాఖల అధికారులు,మహిళా సంఘ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డికి

# ఘన స్వాగతం.. ఘన సన్మానాలు

## హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు






**బోధన్, ఏప్రిల్ 2 ( జనంసాక్షి ) :**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రెండవసారి అధిష్టానం అందించిన సందర్భంగా మొదటిసారిగా బోధన్ కు వచ్చిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్ రెడ్డికి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలకడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు సన్మానాలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయా మండలాల్లోని దేవాలయాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండవ సారి ఎన్నికైన సందర్భంగా, నవిపేట్ మండలంలోని జన్నేపల్లి, ఎడపల్లి మండలం, బోధన్ రూరల్, రెంజల్ మండల శాఖ, బోధన్ పట్టణం మరియు సాలూర మండల శాఖల ఆధ్వర్యంలో మేడపాటి ప్రకాష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్, రెంజల్ మండల అధ్యక్షులు యోగేష్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, ఎడపల్లి మండల అధ్యక్షులు ఇంద్రకరణ్, మాజీ జడ్పీటీసీ మేక విజయ సంతోష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ప్రజాప్రతినిధులు , సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




## సాలూర మండల తహసీల్దార్ గా ఎంఎ నవాజ్

**బోధన్, ఏప్రిల్ 2 ( జనంసాక్షి ) :**
సాలూర మండల నూతన తహశీల్దార్ గా ఎంఎ నవాజ్ గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా నుండి నిజామాబాద్ జిల్లా సాలూర మండల తహసీల్దార్ గా ఎంఎ నవాజ్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సాలూర మండల నాయకులు నూతన తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. సాలూర సర్పంచ్ సోక్కం లావణ్య రవికుమార్, ఉప సర్పంచ్ బుయ్యాన్ సురేష్, హుంస సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఇల్తేపు శంకర్, కేజీ గంగారాం, సిద్దయ్య, అల్లే రమేష్, సహకార సంఘం మాజీ చైర్మన్ అల్లె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ

**ముస్తాబాద్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనిత ఆధ్వర్యంలో పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం పథకాలపై అవగాహన కల్పిస్తూ రైతు భరోసా, మహాలక్ష్మి, వృద్ధులకు, వికలాంగులకు వితంతులకు , పించన్లు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిళ్ళ మురళి, ఉప సర్పంచ్ బాల్ రాజుగౌడ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు సతీష్ గౌడ్, బండి వరాల దేవలక్ష్మి, లక్ష్మీపతి బీలం స్వామి, పలాటి సుధాకర్, పుట్ట ,కృష్ణ ,శేఖర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వార్డు సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కనక దుర్గమ్మ ఆలయానికి దారి హద్దులు ఏర్పాటు చేసిన అధికారులు

**జనం సాక్షి రాయికల్ :**
ప్రజావాణి ఫిర్యాదు పై కదిలిన యంత్రాంగం జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో ఉన్న గన్నే గుట్ట పైన ఉన్న విజయవాడ మరో కనకదుర్గాదేవి ఇంద్రాకిలాద అమ్మవారి ఆలయం మైతాపూర్ గ్రామంలో ఉన్న ఆలయం దారి కొరకు సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో దారి హద్దులు ఏర్పాటు చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు అనుమల్ల రమ,బూస గంగా మల్లయ్య, తొగిటి నవీన్,భూపెల్లి పరమేశ్వరు గ్రామ నాయకులు అనుమల్ల సత్యనారాయణ,మాదిరి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు మండల అధికారులు మైతాపూర్ గ్రామానికి వచ్చి గత రెండు రోజులుగా భూములు కొలిచే పరికరాలు, డిజిటల్ కెమెరాల ద్వారా ప్రభుత్వ నక్ష లో యున్నందున దాని ఆధారంగా ఆలయానికి దారి కొరకు హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ భూమి కొలత ల శాఖ అధికారి కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ ఇట్టి భూమి సరిహద్దుల కొరకు ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు దరఖాస్తు వచ్చినందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే ము వచ్చి డిజిటల్ మెటీరియల్ తో మేజర్ మెంట్ ప్రకారం కొలతలు చేసి సక్రమంగా హద్దులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవాదాసు,గ్రామ పరిపాలన అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ గ్రామ పరిపాలన అధికారి నిమ్మల తిరుపతి,వార్డు సభ్యులు అనుమల్ల రమ, బూస గంగా మల్లయ్య,తొగిటి నవీన్,భూపల్లి పరమేష్, ఆలయకమిటి ఛైర్మన్ రాజనాల మధు,మాజీ సర్పంచ్ గన్నే రాజారెడ్డి గ్రామస్తులు కొల్ల కృష్ణారెడ్డి, అనుమల్ల సత్యనారాయణ, పాలడుగు లింగారెడ్డి, శివనీతి కిష్టయ్య,అరవింద్, శ్రీనివాస్ భూమి పట్టా దారు లు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది తహసీల్దార్ దత్తాద్రి



**ఎడపల్లి, ఏప్రిల్ 2 ( జనంసాక్షి ) :**
ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కోట్లాది రూపాయలతో ప్రజా సంక్షేమానికి నిధులు వెచ్చిస్తుందని ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి స్పష్టం చేశారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా ఎడపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, మహిళలకు మహాలక్ష్మి పథకం, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు బీమా, రేషన్ కార్డుల పంపిణీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తుందన్నారు. రానున్న కాలంలో సైతం ప్రభుత్వం ప్రజలకు అందించిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దత్తాద్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమ, వార్డు మెంబర్లు, ఐకెపి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులతో తమ అనుభవాలను చెప్పించడం జరిగింది.

## జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 02, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్లపేట గ్రామంలో మహనీయుల స్ఫూర్తి సమితి ఆధ్వర్యంలో మహనీయులు జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహ ప్రతిష్ఠాకు గురువారం భూమి పూజ చేశారు. సర్పంచ్ మేడిపల్లి జ్యోతి-దేవానందం, ఉపసర్పంచ్ గుండా నారాయణరెడ్డిలు పాల్గొని భూమి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి ఈ విగ్రహ ప్రతిష్ఠ తొందరలోనే పూర్తిచేసి ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గూడిరి కర్ణాకర్‌రావు, కొండె కిషన్, మాజీ ఎంపిటిసి సింగారపు మధు, ధర్మారావు, రవీందర్, సంతోష్, ఎల్లం, వంశీ, శంకర్, దినేష్, సంతోష్, సురేష్, రామారావు, విశాల్, దీపక్, కిరణ్, అర్జున్‌లు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ధ్యేయం

## ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులతో పేదలకు భరోసా

**ముస్తాబాద్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలంలో 22 గ్రామాల ప్రత్యక్ష అధికారుల ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో సభలు నిర్వహించారు.ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ పథకాలపై చర్చించారు.ఈ సందర్భంగా సురభి దశరథరావు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు పేదలకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించారు. మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలపై స్పందించడం శుభపరిణామన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న అల్పాహార పథకం (ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్ వరకు), ఇందిర కుటుంబ జీవిత బీమా, మధ్యాహ్న భోజన పథకం పొడిగింపు, విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్ఐ రఘు, ఉప సర్పంచ్, మడకంటి వినోద్, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు, కుల సంఘాల సభ్యులను వర్షాలతో ఘనంగా స్థానం మనించారు గ్రామ సర్పంచ్



# వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

◆ వీ-హబ్ ద్వారా మహిళలకు వ్యాపార నైపుణ్యాల శిక్షణ

◆ పెద్దపల్లి వీ-హబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో టీఓటీ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆ వీ-హబ్ కేంద్రాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :
గురువారం పెద్దపల్లి వీ-హబ్ నైపుణ్యాల శిక్షణా కేంద్రంలో సెర్ఫ్ సంస్థకు చెందిన ఏపీఎంలు, స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు, మండల సమాఖ్య అధ్యక్షులకు వీ-హబ్ కార్యక్రమాల పై నిర్వహించిన టీఓటీ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలకు కొత్త వ్యాపార నైపుణ్యాలు నేర్పించి పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి పెద్దపల్లి జిల్లాలో వీ-హబ్ నైపుణ్యాల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలకు బ్యాంకుల నుండి రుణాలు పొందడం, ఉత్పత్తులకు బ్రాండింగ్, లేబులింగ్ చేయడం, మార్కెట్లో స్థిరపడడం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ ఇక్కడ అందిస్తున్నామని అన్నారు.ఇప్పటికే చిన్న స్థాయిలో వ్యాపారం చేస్తున్న మహిళలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు కూడా ఈ కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు.డిగ్రీ, బీటెక్ వంటి ఉన్నత చదువులు అభ్యసిస్తున్న యువతులకు ఉద్యోగ అవకాశాల కోసం అవసరమైన ఇంటర్వ్యూ నైపుణ్యాలు కూడా ఈ కేంద్రంలో అందిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని స్వశక్తి సంఘాల మహిళలందరూ పారిశ్రామికవేత్తలుగా ఎదగేందుకు సెర్ఫ్ సిబ్బంది, మండల సమాఖ్య అధ్యక్షులు సమిష్టిగా కృషి చేయాలని, విహబ్ అధికారులు ఈ దిశగా ప్రత్యేకంగా పని చేయాలని కలెక్టర్ సూచించారు.మన జిల్లాలోని వీ-హబ్ సాధించే విజయాల పరిశీలించి ఇతర జిల్లాలో కూడా వీహబ్ కేంద్రం ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, ఇతర జిల్లాలకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా మన విహబ్ కేంద్రం విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కాలిందిని, అదనపు డిఆర్డిఓ బి. రవీందర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, వీ-హబ్ డైరెక్టర్ జైహింద్, అసోసియేట్ డైరెక్టర్ ఉష, ప్రోగ్రాం మేనేజర్లు తాజ్, అబిద్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు
## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఏప్రిల్02(జనంసాక్షి) :
జిల్లాస్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా జరిగాయని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రీడింగ్ కాంపిటీషన్ 2026 లో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ లో భాగంగా గురువారం జిల్లా పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.14 మండలాల నుంచి 22 మంది విద్యార్థులు ఈ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, విద్యార్థులకు తెలుగు ఆంగ్లం ఉర్దూ భాషల్లో ధారాళంగా చదవడం కథలు చెప్పడం వంటి అంశాలలో పోటీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.రీడింగ్ చాంపియన్షిప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రీడింగ్ కాంపిటీషన్ నిర్వహించి పిల్లలకు బహుమతులు అందించాలని వినూత్నంగా ఆలోచించిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఉండాలని అప్పుడే వారు మంచి విజయాలు సాధిస్తారని కలెక్టర్ సూచించారు.సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి బహుమతులు జ్ఞాపికలు ప్రశంస పత్రాలను అందిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్ జిల్లా రిసోర్స్ టీం అధికారి గడ్డం జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలి

◆ 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ అభివృద్ధికి చర్యలు ◆ కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి/రామగిరి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :
ప్రజల భాగస్వామ్యంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తుందని అన్నారు.99 రోజుల స్పెషల్ ప్రోగ్రాం క్రింద పారిశుధ్య నిర్వహణ, పెండింగ్ ఫైల్స్ పరిష్కారం, వైద్యశాఖ పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు, రోడ్డు భద్రత పై అవగాహన, వ్యవసాయం , మహిళా సంక్షేమం వంటి వివిధ రంగాలపై ప్రత్యేక కార్యక్రమాలు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాల ను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సలహాలు అందించాలని అన్నారు. డిసెంబర్ నెలలో గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా ముగిసి పాలక వర్గాలు ఏర్పడ్డాయని, 15 వ ఆర్థిక సంఘం సంబంధించి పెండింగ్ నిధులు ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు.గ్రామాల వద్ద అందు బాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ అవసరాల మేరకు చేపట్టాలని, గ్రామ సభ కార్యక్రమంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు అనే అంశం పై చర్చించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేస్తాం

**గ్రామసభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు**





పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :
ఓదెల మండలం రూపునారాయణ పేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రూపునారాయణపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్ల కొనుగోలు 500 బోనస్, చేయూత పెన్షన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణలక్ష్మి /షాది ముబారక్ చెక్కులు, కొత్తరేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అలాగే నూతన పథకాలు ఇందిరామ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ఆర్థిక సహాయం,ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం కల్పించడం జరుగుతుంది. దివ్యంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టేడ్ మోటరైజ్డ్ వాహనలు పంపిణి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చేరవేసేలా ప్రభుత్వ కృషి చేస్తుందని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహనా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ఎంపీడీఓ, ఎ డి మరియు సర్పంచ్,బొంగోని రమ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జిలుక స్వప్న సంతోష్, మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

# ఆర్టిజన్ కార్మికులకు ఎపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి

**ఆర్టిజన్స్, అన్ మ్యాన్ కార్మికుల ధర్నా**



పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :
తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్, ఆన్ మ్యాన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా జేఏసీ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్స్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తించి సంస్థలో విలీనం చేసుకోవాలని, మీటర్ రీడర్స్ మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులు అందరికీ (జీ ఓ 11)ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో రెండుసార్లు సర్కిల్ ఆఫీస్ ముందు వంట వార్పు నిర్వహించి నిరసన తెలిపిన యాజమాన్యం నుండి ఏలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తక్షణమే మా డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ నెల 7 న టీజీఎన్పీడిసిఎల్ కంపెనీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. అప్పటికి యాజమాన్యం స్పందించకుంటే ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఆందోళనలో ఆర్టిజన్ జేఏసీ జిల్లా చైర్మెన్ మల్ల కిషన్ రెడ్డి, ఎల్లయ్య, దాసరి కోటి, గోపతి తిరుపతి, ఆది కొండల్, రాపోలు సురేష్, ఖలీం, భాస్కర్, ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్, వెంకటేష్, హజర్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

**జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**



పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :
జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదో తరగతి భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7495) మంది హాజరు కావాల్సి ఉండగా, (7485) మంది హాజరు కాగా,(10) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ◆ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు ప్రజలకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం, మండలంలోని గర్రెపల్లి గ్రామంలో గ్రామ సభ సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ అధ్యక్షతన,నిర్వహించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీలగిరి దివ్యదర్శన్ రావు ప్రత్యేక అధికారిగా వ్యవహరించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ రెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ అతిథులుగా గ్రామ ఉపసర్పంచ్ పాలకవర్గం హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ తో కార్యక్రమం ప్రారంభించిన తదుపరి సర్పంచ్ వీరగోని రమేష్ గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ స్వాగత ఉపన్యాసం పరిచయ కార్యక్రమం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ గృహజ్యోతి సన్నవడ్లకు బోనస్ చేయూత పెన్షన్లు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఇందిరా మహిళా శక్తి వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డులు మొదలైన వాటికి సంబంధించిన వివరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టబోయే ప్రి ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు అల్పాహార పథకము ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఇంటర్మీడియట్ చదివే విద్యార్థు లకు మధ్యాహ్న భోజన పథకము తో పాటు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థులకు మోటర్ రైజ్డ్ వాహనాలు, పంటల




వైవిధ్యకరణ ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం తదితర అంశాలపై,మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన రావు, గ్రామ సభకు హాజరైన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇస్తున్న అన్ని రకాల పథకాలను అర్హులైన వారందరికీ అందేలా తగు చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులందరూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రతి ఒక్కరూ గ్రంథాల యాలను ఉపయోగించుకోవాలని గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలు జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం ఇంటర్మీడియట్ వరకు పిల్లలకు అల్పాహార పథకం మధ్యాహ్న భోజన పథకము,ఇందిరమ్మ కుటుంబం జీవిత బీమా పథకము లాంటి కొత్త పథకాలను ప్రవేశపెడుతుందని వీటిని అర్హులైన వారందరూ తప్పకుండా ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రామ సభకు గ్రామంలోని మహిళా సంఘాల తరఫున పెద్ద ఎత్తున మహిళలు హాజరై మూడు గంటలపాటు కార్యక్రమంలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేశారు.





సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 02(జనంసాక్షి) :**
కమాన్‌పూర్ మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సుందరం ఫౌండేషన్ పౌండర్, బోనాల వెంకట స్వామి పెంచికల్ పేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న ప్రసిద్ధ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి కోసం రూ. 10,564/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాంతీయ ప్రజల సంక్షేమం మరియు ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గౌడ సంఘం అధ్యక్షులు బైరీ అంజయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాడికొండ శంకర్, సర్పంచ్ పల్లె మాధవి- నారాయణ, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, కావేటి కిషన్, కమ్మటి సాయి , పల్లెర్ల ప్రభాకర్,ఆకనపల్లి సుధాకర్, మ్యాడగొని సదానందం, పదాల సుధాకర్, కమ్మటి అంజయ్య, భక్తులు పాల్గొన్నారు...

# విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :**
ఐ డి ఓ సి హాల్ మాట్లలో నిర్వహించిన జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలో ఎంపీపీ ఎస్ నీరుకుల్ల లో 2 వ తరగతి చదువుతున్న సాయి సమీర," ఇంగ్లీష్ రీడింగ్ " లో "జిల్లా స్థాయి ఎంపీపీ ఎస్ లో ద్వితీయ బహుమతి " 4 వ తరగతి చదువుతున్న అలియా ఫాతిమా " ఉర్దూ రీడింగ్" లో "జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి " గెలుచుకొని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా బహుమతి సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఇట్టి జిల్లా స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు 14 మండలాల నుండి సుమారుగా 90 మంది విద్యార్థులు పాల్గొనగా , మన మండలం నకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్థాయి లో బహుమతులు గెలుచుకున్న పైన తెలిపిన విద్యార్థులకు, ఇట్టి విజయానికి కృషి చేసిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు, మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రత్నాకర్ రెడ్డి, దివాకర్ కవిత సీఆర్పీలు అభినందనలు తెలిపారు.



## ఆరవ వార్డులో ఉన్నటువంటి అన్ని సమస్యలు పరిష్కారం చేస్తా

### - కౌన్సిలర్ భాగం సాయికిరణ్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :**



పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో ఆరవ వార్డులో ఉన్నటువంటి అన్ని సమస్యలను పరిష్కారం చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టుతున్న అన్ని,సంక్షేమ పథకాలను ఆరవ వార్డు ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ స్పష్టం చేశారు. గురువారం ప్రజా పాలన పట్టణ ప్రణాళిక, 99 రోజుల కార్యచరణలో, భాగంగా నిర్వహించిన గ్రామసభకు హాజరైన ఆరవ వార్డు కౌన్సిలర్, భాకం సాయికిరణ్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రణాళిక ద్వారా వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు అన్ని సౌకర్యాలు అభివృద్ధి పనులు కల్పిస్తామన్నారు. పింఛన్లు రేషన్ కార్డులు ఇందిర ఇంట్లో వితంతు వృద్ధాప్య పింఛన్ల తో పాటు వార్డులో ఉన్నటువంటి లో వోల్టేజ్ సమస్యను అతి తొందరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని సాయికిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు ఉట్ల వర ప్రదీప్ ,చింతల రాజు ,డాక్టర్ సింధుజ ,ఏఎన్ఎం సరస్వతి ,అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలున్యాతరి ప్రభాకర్ ,న్యాతరి శ్రీనివాస్, అరె పల్లి కిరణ్ ,ఆరెపల్లి సోహన్ రాజ్ ,ఆరేపల్లి హేమన్ ,రాజ్ కొండ్ర ప్రణయ్ ,న్యాతరి దుర్గయ్య ,మామిడిపల్లి శ్రీకాంత్ ,న్యాతరి మహేష్ ,ఆరెపల్లి వెంకటేష్ ,న్యాతరి శంకర్ తో పాటు వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో ప్రజా పాలన పట్టణ ప్రణాళిక వార్డు సభ

### - హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :**
ప్రజా పాలన పట్టణ ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలు చేసేందుకు గురువారం ఏడవ వార్డులో కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఆధ్వర్యంలో వార్డు సభ ఏర్పాటు చేసి ప్రజల నుండి ఉన్నటువంటి వివిధ రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్,మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట,విజయ రమణారావు ఆదేశాల మేరకు ఏడవ వార్డులోని సమస్యలన్నింటిని పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వార్డు ప్రజలకు అందజేసి ఏడవ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ నిరుపేద ప్రజలకు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.





# మహమ్మాయి అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే విజయరమణారావు ప్రత్యేక పూజలు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** మండలం లోని చిన్నకల్వల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవముల సందర్భంగా స్థానిక నాయ కులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు.తదుపరి ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణా రావు ను,ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమేష్, ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలు కోసమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

◆ మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ ◆ అన్ని వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు





**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అందులో భాగంగానే గురువారం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలను నిర్వహించి ప్రజల నుండి వివిధ రకాల సమస్యలపై వినతులను స్వీకరించినట్లు మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు రాధాకృష్ణ స్పష్టం చేశారు. గురువారం నాలుగో వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభకు ముఖ్య అతిథిగా హాజరైన బిరుదు రాధాకృష్ణ మాట్లాడారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వార్డు సభలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాల అమలు తీరుపై ఇంకా అమలు చేయాల్సిన పథకాల కొరకు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గ్యాస్ సబ్సిడీ 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ రేషన్ కార్డులు ఇందిర మ్మఇండ్లు సన్న బియ్యం,500 బోనస్, రైతు రుణమాఫీ రైతు భరోసా, వృద్ధాప్య పింఛన్లు వికలాంగుల పింఛన్లు అందజేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపా రు. మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో కౌన్సిలర్ స్వరూప శేఖర్ ఆధ్వర్యంలో వార్డు సభ, రెండవ వార్డులో గాజుల రాజమల్లు, మూడవ వార్డులో కందునూరి సమతా కుమార్, నాలుగవ వార్డులో బిరుదు రాధాకృష్ణ, ఐదవ వార్డులో గారిగే శోభారాణి శ్రీనివాస్ ఆరవ వార్డులో భాకం సాయికిరణ్ ఏడవ వార్డులో ఉట్ల వర ప్రదీప్ ఎనిమిదవ వార్డులో చింతల రాజు 9 వ వార్డులో తౌ ర్రికొండ ప్రభాకర్ పదవ వార్డులో అంతటి పుష్పలత 11వ వార్డులో కల్వల శంకరమ్మ ఓదెలు 12వ వార్డులో అమీరిశెట్టి శ్రావణి రాకేష్ 13వ వార్డులో సిద్ధ తిరుపతి 14వ వార్డులో వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ 15వ వార్డులో గాదాసు మంజుల రవీందర్ల ఆధ్వర్యంలో వార్డు సభలు నిర్వహించి ప్రజల నుండి వివిధ రకాల సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్ని వార్డులను పర్యటించి వార్డుల వారీగా అధికారులను నియమించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజకుమార్ తో పాటు మేనేజర్ అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా
## తౌర్రి కొండ ప్రభాకర్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 9వ వార్డును అభివృద్ధి చేస్తానని వార్డు కౌన్సిలర్ తౌర్రికొండ ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం ప్రజా పాలన పట్టణ ప్రణాళికలో భాగంగా వార్డు సభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన వార్డు కౌన్సిలర్ తౌర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వార్డు ప్రజలకు అందజేస్తానని, 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజల నుండి వివిధ రకాల సమస్యలపై వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ అప్పాల తిరుమల తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించిన
### - మండల అధికారులు



**ఎలిగేడు,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** మండలం లోని తెలంగాణ రాష్ట్రంలో జరుగు తున్న ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా మండల పరిధిలో ఉన్న ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలో గురువారం మండల. అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు.జరిగిన ,జరుగ బోవు అభివృద్ధి పథకాల గురించి ,ప్రజలకు అందుతున్న ప్రతి పథకం గురించి తెలిపి గ్రామ సభలో వివరించారు. గ్రామ సభ సర్పంచ్ మద్దెల రమాదేవి - సంపత్ ఆధ్వర్యములో నిర్వహించారు.ఈ కార్యక్రముములో ఉప సర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్ ,వార్డు సభ్యులు ,ప్రత్యేక అధికారి సురేష్ ఏ ఈ వో ,జీ పి వో ,ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ విద్యుత్ అధికారులు పంచాయతీ కార్యదర్శి మహిళలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లక్ష్మీదేవి కటాక్షంతో సంస్థ లాభాల బాటలో పయనించాలి
### -ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 02 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరం లాభాల బాటలో పయనించాలని రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా గురువారం జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో ఆయన లక్ష్మీదేవి పూజ నిర్వహించి మాట్లాడారు. లక్ష్మీదేవి కృపాకటాక్షం వల్ల ఈ నూతన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లాభాల బాటలో పయనించాలని, సంస్థలోని ఉద్యోగులు క్షేమంగా ఉండాలని అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (ప) పి. అరవింద్ రావు , ఐఈడి ఏజిఎం చంద్రశేఖర్, డీజీఎం(ఫైనాన్స్) రామచంద్ర, డిప్యూటీ (ఫైనాన్స్) మేనేజర్ తిరుపతి రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్స్ విశాల్, ప్రశాంత్, హిమవర్ష, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ జే. సునీత, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, సివిల్ అధికారిని సోనియా, జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ చిట్టంపల్లి మహేందర్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సత్యసాయి ఆధ్వర్యంలో చలివేంద్రం, ఉచిత మజ్జిగ పంపిణీ



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 02 (జనంసాక్షి):** పట్టణములోని శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గురువారం సంతలో చలివేంద్రం ఏర్పాటు, ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీకేపీ ఏజెంట్ ఏ. నెహ్రూ హాజరై ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభించి మాట్లాడారు. సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఉచిత మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ జేటిఓ రాధాకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారావు, మల్లయ్య అనంతుల రాజు, కిష్టయ్య, లక్ష్మీనారాయణ, శ్రవణ్ కుమార్, రమేష్, ఇందిరాకుమారి, మంజుల సరోజన, విజయలక్ష్మి, దివ్య, భార్గవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సంరక్షణకు కొరకు బిఎంఎస్ కృషి చేస్తుంది
### -సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు బకాయిలు వెంటనే చెల్లించాలి
### -బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, బి.ఎం.ఎస్ జాతీయ నాయకులు లక్ష్మారెడ్డి



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 02 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సంరక్షణకు కొరకు బిఎంఎస్ కృషి చేస్తుందని బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యవర్గ సమావేశం బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు కొరకు నూతన బొగ్గు గనుల సాధన వేలంపాట ద్వారా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జోక్యంతో సింగరేణి సంస్థలో పరిపాలన విభాగం సమర్థవంతంగా పనిచేయడం లేదని, సంస్థ భవిష్యత్తు,కార్మిక హక్కుల సంరక్షణకు ఉద్యమించాలని, ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు సుమారు రూ.51,149 వేలకోట్లు వెంటనే చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల నాయకులు పి. మాధవ నాయక్, మంద రమాకాంత్, పులి రాజారెడ్డి,అప్పని శ్రీనివాస్, యతిపతి సారంగపాణి, మాదాసి రవీందర్, ఆకుల హరీష్, వడ్డేపల్లి కుమారస్వామి గట్టు శ్రీనివాస్, నాతాడి శ్రీధర్ రెడ్డి, రాగం రాజేందర్, కర్రావుల మహేష్, సాయవేణి సతీష్, అరుకాల ప్రసాద్, రౌతు రమేష్,వి. సుజంధర్, నర్సింగారావు, కిషన్ నాయక్, లీలా కృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికల గ్రామ సభలు



**ఎలిగేడు,ఏప్రిల్ 02(జనంసాక్షి) :** మండలంలోని ఎలిగేడు లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా గురువారము మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ప్రభుత్వం నుండి గ్రామ ప్రజలకు అందుతున్న పథకాలను వివరించారు. గ్రామాల అభివృద్ధి ,పారిశుధ్యం ,తాగునీటి సరఫరా ,ఆరోగ్య సేవలు ,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై అధికారులు విస్తృతంగా చర్చించారు. రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు ,మహాలక్ష్మీ పథకం ,గృహజ్యోతి ,చేయూత పెన్షన్లు ,కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,కొత్తరేషన్ కార్డులు తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామం లోని సమస్యలను గుర్తించి వాటికీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కారాలు చూపించేందుకు తీర్మానాలు తీసుకున్నారు.జరుగు తున్న సమావేశంలో గ్రామ ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమములో ధూళికట్ట లో మండల ప్రత్యేక అధికారి నరేష్ కుమార్ నాయుడు ,ఎలిగేడు గ్రామానికి తాహసీల్దారు ,ముప్పిరి తోట గ్రామానికి ఎం పీ వో ,సుల్తానాపూర్ గ్రామానికి ఎం పీ డి వో,ఆయాగ్రామాల ప్రత్యేక అధికారులు ,మండల స్థాయి అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచులు ,వార్డు సభ్యులు ,గ్రామ స్థాయి అధికారులు ఏ ఎన్ ఎం లు ఏ డబ్ల్యూటి అంగన్వాడీ టీచర్లు ,ఆశాలు,వి వో ఏ లు గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.